RNI-TELTEL/2017/72695

శుభ తెలంగాణ

20 అక్టోబర్ 2022

గురువారం| మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :232

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## గొర్రెపిల్లల పంపిణీ పథకం.. నగదు బదిలీని అడ్డుకునేందుకు బీజేపీ కుట్ర



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో గొర్రె పిల్లల పంపిణీ పథకం అమలవుతున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మునుగోడు ఎన్నికల షెడ్యూల్‌కు ముందే లబ్ధిదారులకు నగదు బదిలీ ప్రారంభించామన్నారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కుల వృత్తులకు పునర్వైభవం తీసుకురావడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో రూ.11 వేల కోట్లతో గొర్రె పిల్లల పంపిణీ చేపట్టామన్నారు.రెండో విడత లబ్ధిదారులందరికీ నగదు బదిలీ చేస్తామని మంత్రి తలసాని స్పష్టం చేశారు. నగదు బదిలీని అడ్డుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఆ పార్టీ చిల్లర రాజకీయాలను

వివరాలు 2లో..

## బీజేపీలో చేరిన బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): టీఆర్ఎస్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ చేతుల మీదుగా బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. బూర నర్సయ్యగౌడ్

వివరాలు 2లో..

# కేసీఆర్ తర్వాత కేటీఆరే సీఎం

- సీఎం అయ్యే అన్ని అర్హతలు కేటీఆర్ కు ఉన్నాయన్న మంత్రి
- బూర నర్సయ్య బీజేపీలోకి వెళ్లడం ఆయన వ్యక్తిగతం అని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా పోటీ చేయొచ్చన్న శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేసీఆర్ తర్వాత రాష్ట్రానికి కేటీఆరే సీఎం అవుతారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి కేటీఆరే అని స్పష్టం చేశారు. కేటీఆర్ కు సీఎం అయ్యేందుకు అన్ని అర్హతలున్నాయని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ బీజేపీని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారని చెప్పారు. ఆ తర్వాత కేటీఆరే సీఎం అవుతారని స్పష్టం చేశారు. వందకు వంద శాతం రాష్ట్రానికి నెక్స్ట్ సీఎం కేటీఆరే అని..ఈ విషయాన్ని పార్టీలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు.

**ఛీ కొడుతున్నా బుద్ధిరావడం లేదు..**

మునుగోడు ఉపఎన్నికల్లో బీజేపీ నేతల మాటతీరు సరిగ్గా లేదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్తూ...అబద్ధపు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. మునుగోడు ప్రజలు బీజేపీని ఛీ కొడుతున్నా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు. ఎన్నికల కమిషన్.. కేంద్రం తమ చేతుల్లో ఉందని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కారును పోలిన గుర్తులు వద్దంటున్నా ..అవే కేటాయించేలా చేసి బీజేపీ తొలి కుట్రకు తెరలేపిందన్నారు. మునుగోడులో బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా..గెలిచేది టీఆర్ఎస్సే అన్నారు.

**గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు..**

8 ఏండ్ల బీజేపీ పాలనలో ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లోనూ బీజేపీ అబద్ధపు హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. అవే హామీలను

వివరాలు 2లో..



వివరాలు 2లో..

## మునుగోడు బీజేపీ నేతతో ఫోన్ లో మాట్లాడిన కేటీఆర్..

- గట్టుప్పల్ బీజేపీ నేత జగన్నాథంకు కేటీఆర్ ఫోన్
- టీఆర్ఎస్ గెలుపుకు సహకరించాలని కోరిన కేటీఆర్
- మీ ఆశీర్వాదం కావాలన్న కేటీఆర్

## ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష!



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు హైదరాబాద్, సైబరాబాద్ సీపీ సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కేసీఆర్ చర్చిస్తున్నట్లు సమాచారం. ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న సీఎం కేసీఆర్.. నేరుగా అధికారులతో సమావేశమయ్యారు.ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరైన సీఎం కేసీఆర్, అక్కడ్నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేసీఆర్ పలువురు రైతు సంఘాల నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, పలువురు ఎంపీలతో చర్చలు జరిపారు. బీఆర్ఎస్, టీఆర్ఎస్ కార్యాలయాల పనులను కేసీఆర్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖతో కూడా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరిపాలన, ప్రభుత్వ పథకాల ప్రచారం, నిధుల సమీకరణపై సీఎస్ సోమేశ్ కుమార్‌తో హస్తినలోనే సీఎం సమీక్షించారు.

## టీఆర్ఎస్, బీజేపీలకు ఈసీ కొమ్ముకాస్తోంది



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎన్నికల బ్యాలెట్ లో అన్యాయం జరిగిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ పార్టీలకు బ్యాలెట్ లో ముందు స్థానం ఉండాలన్నారు. జాతీయ పార్టీల తర్వాత టీఆర్ఎస్ కు 4వ స్థానం కేటాయించాలి కానీ.. టీఆర్ఎస్ కు రెండో స్థానం ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఆల్ఫాబెటికల్ ఆర్డర్ ప్రకారం కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ

వివరాలు 2లో..

## కన్నతల్లికి అన్నంపెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడా?

- రాజుపేట గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించిన హరీశ్ రావు
- బీజేపీని చిత్తుగా ఓడించాలన్న హరీశ్
- రాజగోపాల్ రెడ్డి స్వార్థంతోనే ఉప ఎన్నిక వచ్చిందని విమర్శ



వివరాలు 2లో..

## 26న కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఖర్గే

- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ఘన విజయం
- శశి థరూర్ పై ఘన విజయం సాధించిన ఖర్గే
- ఖర్గేకు 7,897 ఓట్లు.. థరూర్ కి 1,072 ఓట్లు
- 24 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాంధీ కుటుంబం వెలుపలి వ్యక్తి



హైదరాబాద్(శుభ తెలంగాణ): పేద కుటుంబంలో పుట్టిన తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో చిక్కుకున్న ప్రస్తుత తరుణంలో.. పారదర్శక ఎన్నిక ద్వారా పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకున్న

వివరాలు 2లో..

## కాంగ్రెస్ పార్టీలో నా పాత్ర ఏంటో ఖర్గేజీని అడగండి

- పార్టీకి అధినేత అధ్యక్షుడేనన్న కాంగ్రెస్ యువనేత
- తాను ఏం చేయాలన్నది ఆయనే నిర్ణయిస్తారని వ్యాఖ్య
- వెళ్లి ఖర్గేజీ, సోనియాజీని అడగండన్న రాహుల్



హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా గాంధీ కుటుంబేతరుడు మల్లికార్జున ఖర్గే విజయం సాధించడంతో.. గాంధీ వారసుడు, యువ నేత రాహుల్ గాంధీ పాత్ర ఏంటన్న దానిపై ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడు రానుండడంతో ఇకపై మీరు ఏం చేయబోతున్నారంటూ విలేఖరులు రాహుల్ ను ప్రశ్నించారు. దీనికి ఆయన వెళ్లి ఖర్గేజీని అడగాలని సూచించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా ఏపీలోని కర్నూలు జిల్లా పరిధిలో పాద యాత్ర చేస్తున్న రాహుల్ ప్రెస్ మీట్ పెట్టారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు రావడానికి ముందే ఆయన ఖర్గేని అడగాలని సూచించడం గమనార్హం."కాంగ్రెస్ అధ్యక్షుడే పార్టీకి సుప్రీమ్. ప్రతి సభ్యుడు ఆయనకు రిపోర్ట్ చేయాల్సిందే. పార్టీలో నా పాత్ర ఏంటన్నది ఆయన నిర్ణయిస్తారు. దయచేసి ఖర్గేజీ, సోనియా గాంధీజీని అడగండి" అంటూ

వివరాలు 2లో..

## ఊపిరి ఉన్నంతకాలం టీఆర్ఎస్ ను వీడేది లేదు

- బీజేపీలో చేరుతున్నానన్న వార్తలను ఖండించిన పద్మారావు
- సీఎం కేసీఆర్, ఆయన కుటుంబంతో సన్నిహిత సంబంధాలున్నాయని వ్యాఖ్య
- కేసీఆర్ తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ



హైదరాబాద్(శుభ తెలంగాణ): తాను టీఆర్ఎస్ ను వీడి బీజేపీలోకి చేరుతానని వస్తున్న వార్తలపై తెలంగాణ డిప్యూటీ స్పీకర్ పద్మారావు స్పందించారు. ఈ విషయమై సికింద్రాబాద్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, ఇవన్నీ ఒట్టి పుకార్లే అని స్పష్టం చేశారు. ఊపిరి ఉన్నంత కాలం టీఆర్ఎస్ ను వీడేది లేదని అన్నారు. పార్టీలో తనకు లోటు లేదని చెప్పారు.

వివరాలు 2లో..

## 21న ఢిల్లీకి షర్మిల.. కాళేశ్వరంపై ఈడీకి ఫిర్యాదు !



హైదరాబాద్(శుభ తెలంగాణ): వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఈ నెల 21 న మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి లేదా కేంద్ర జలశక్తి శాఖకు ఆమె ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ ఇప్పటికే అక్టోబరు 7న సీబీఐకి వైఎస్ షర్మిల ఫిర్యాదు చేశారు. "రూ. 1.2 లక్షల కోట్లతో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్

వివరాలు 2లో..

## గొర్రెపిల్లల పంపిణీ పథకం.. నగదు బదిలీని అడ్డుకునేందుకు బీజేపీ కుట్ర

-మొదటి పేజి తరువాయి

ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజాస్వామ్యంలో చిల్లర రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నాయని చెప్పారు. బీజేపీ నేతలు అబద్ధపు మాటలు చెప్తూనే ఉంటారని విమర్శించారు. గొల్లకురుమలకు ఇచ్చే డబ్బులను ఆపడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ఉపఎన్నిక వస్తుందన్న వార్తలు అవాస్తవమని చెప్పారు. అవన్నీ గాలి వార్తలని కొట్టిపారేశారు. బీజేపీ నేతలు అబద్ధపు మాటలు చెప్తూనే ఉంటారని విమర్శించారు.

# బీజేపీలో చేరిన బూర నర్సయ్య గౌడ్

-మొదటి పేజి తరువాయి

తో పాటు కాంగ్రెస్ నేత వడ్డేపల్లి నర్సింగ్‌రావు కుమారుడు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, పీసీసీ సెక్రటరీ వెంకటేష్ ముదిరాజ్, టీడీపీ నేత రవిప్రకాశ్ యాదవ్ తదితరులు కాషాయ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తా

ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. టీఆర్ఎస్ ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రలోని బీజేపీ ప్రభుత్వ చొరవతోనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో ముందుకు పోతానని చెప్పారు. 'అందరి తెలంగాణ, అభివృద్ధి తెలంగాణ' కోసం పనిచేస్తానని వెల్లడించారు. కొందరి కోసమే తెలంగాణ ఏర్పడలేదన్నారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తేవడానికి కృషిచేస్తానని తెలిపారు.

**తెలంగాణలో కుటుంబ పాలన**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ అన్నారు. తెలంగాణలో ప్రజల ఆకాంక్షలతో కూడిన ప్రభుత్వం ఏర్పాటు అవసరమని చెప్పారు. మునుగోడులో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన దళిత బంధు ,దళితులకు మూడెకరాల భూమి హామీలను ఇంత వరకు నెరవేరలేదన్నారు. తెలంగాణాలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి జరగటం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తెలంగాణలో కుటుంబ పాలన ,అవినీతి పాలన, నియంత పాలన కొనసాగుతోందని విమర్శించారు.

**రాజీనామా...పార్టీ ప్రస్థానంపై లేఖ..**

ఈ నెల 15న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ టీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ సీఎం కేసీఆర్ కు లేఖ పంపారు. 2009 నుంచి తెలంగాణ ఉద్యమం, పార్టీ ప్రస్థానంపై లేఖలో ప్రస్తావించారు. 2019లో ఎంపీగా ఓడిన తర్వాత చాలా అవమానాలను ఎదుర్కొన్నానని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో బూర నర్సయ్య గౌడ్ క్రియాశీలక పాత్ర పోషించారు. 2013 సంవత్సరంలో టీఆర్ఎస్‌లో చేరిన ఆయన.. 2014 లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు.

# కాంగ్రెస్ పార్టీలో నా పాత్ర ఏంటో ఖర్గేజీని అడగండి

-మొదటి పేజి తరువాయి

రాహుల్ బదులిచ్చారు. పార్టీ ఎన్నికలపై వస్తున్న విమర్శలు, వ్యాఖ్యలపైనా రాహుల్ స్పందించారు."ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ లో ఎన్నికల గురించి ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ స్వేచ్ఛా యుతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం పట్ల నేను గర్విస్తున్నాను. బీజేపీ తోపాటు ఇతర ప్రాంతీయ పార్టీలు ఎందుకు ఎన్నికల పట్ల (అధ్యక్ష స్థానానికి) ఆసక్తి చూపించడం లేదు?" అని రాహుల్ ప్రశ్నించారు.

# మునుగోడు బీజేపీ నేతతో ఫోన్ లో మాట్లాడిన కేటీఆర్..

-మొదటి పేజి తరువాయి

మునుగోడు ఉప ఎన్నికలో గెలుపు కోసం అన్ని ప్రధాన పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. మరోవైపు నియోజకవర్గానికి చెందిన ఒక బీజేపీ నేతతో మంత్రి కేటీఆర్ ఫోన్ లో మాట్లాడిన ఆడియో లీక్ కావడం సంచలనం రేపుతోంది. నియోజకవర్గంలోని గట్టుప్పల్ బీజేపీ ఇన్చార్జీగా వ్యవహరిస్తున్న జగన్నాథంకు కేటీఆర్ ఫోన్ చేశారు. టీఆర్ఎస్ గెలుపుకు సహకరించాలని కోరారు. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురించి తన కంటే మీకు ఎక్కువ తెలుసని... కోమటిరెడ్డి నిజమైన బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్త కాదని ఫోన్ లో కేటీఆర్ అన్నారు. 'రాష్ట్రంలో బీజేపీ గవర్నమెంట్ వచ్చేది లేదు, టీఆర్ఎస్ గవర్నమెంట్ పోయేది లేదు. రాజగోపాల్ రెడ్డి గారి గురించి నాకంటే మీకే ఎక్కువ తెలుసు. ఆయన ఎన్నడైనా నియోజకవర్గాన్ని పట్టించుకున్నారా, ప్రజలను పట్టించుకున్నారా? మీకు నేను చెప్పాల్సిన అవసరం లేదు. రాజగోపాల్ రెడ్డి పాత ఆరెస్సెస్ మనిషో, పూర్తి స్థాయి బీజేపీ మనిషో అయితే పర్వాలేదు. అవకాశవాదం కోసం పార్టీ మారాడే తప్ప... ఆయనకు మోదీ మీదో ఇంకెవరిమీదో ప్రేమ లేదు. గట్టుప్పల్ లో మీరు నాకు సహకరిస్తే బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందాం. నియోజకవర్గాన్ని కూడా దత్తత తీసుకుంటానని నేను చెప్పా. నేను పని చేసే మీ సహకారాన్ని అడుగుతున్నా. డొల్ల మాటలు చెప్పి అడగడం లేదు. దయచేసి నాకు మీ ఆశీర్వాదం కావాలి. మీరొక్కరు సహకరిస్తే చాలు. మా వాళ్లంతా మీకు చాలా ఇన్ ఫ్లూయెన్స్ ఉందని చెపుతున్నారు. మీ నియోజకవర్గంలో 79 వేల మందికి రైతుబంధు వస్తోంది. 43 వేల మందికి పెన్షన్లు వస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు మీలాంటి వాళ్లు ఆశీర్వదిస్తే ఇంకా ఎక్కువ పని చేయాలనిపిస్తుంది' అని కేటీఆర్ చెప్పారు. అయితే ఈ సందర్భంగా కేటీఆర్ మాటలకు అడ్డుతగిలిన జగన్నాథం... రైతు బంధుకు లిమిట్ ఉండాలని, చిన్న రైతులకే రైతుబంధు ఇవ్వాలని, వందల ఎకరాలు ఉన్నవాళ్లకు ఇస్తే పెద్దపెద్ద రైతులు, పెట్టుబడిదారులే బాగుపడతారని చెప్పారు. దీనికి సంబంధించిన వీడియోను మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ట్విట్టర్ లో షేర్ చేశారు. నిరాశలో కూరుకుపోయిన ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ ఫోన్లు చేస్తూ విపక్ష నేతలను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# కన్నతల్లికి అన్నంపెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడా?

-మొదటి పేజి తరువాయి

మర్రిగుడెం : మండలం రాజుపేట తండాలో గ్రామస్థులతో సమావేశమైన మంత్రి హరీష్ రావు%ో% స్థానిక సమస్యలపై ప్రజలతో మాటా మంతి జరిపారు. తండా వాసులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ముక్త కంఠంతో తెరాసాకు ఓటు వేస్తామని ప్రజలు చెప్తున్నారు, ప్రజలు చాలా తెలివైన వారు అన్నారు. మునుగోడు ప్రజల ఫ్లోరైడ్ బాధలు తీర్చడానికి కేసీఆర్ ప్రతిన పునారు అన్నారు. కెసిఆర్ ఫ్లోరైడ్ బాధలు తీర్చారు, ఇందులో బీజేపీ వాళ్ళ పాత్ర ఏమైనా ఉన్నదా అన్నారు. నీతి అయోగ్ ఒక్క పైసా ఇవ్వలేదు, కానీ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కేంద్ర నిధులు అని.. ఏ సంక్షేమ పథకంలో ఒక్క పైసా కేంద్రానిది ఉన్నదా అని ప్రశ్నించారు.అబద్ధాలు చెప్పి ప్రజల్ని మోసం చేయాలని చేస్తున్నారు. ఇప్పటికే తాగు నీరు ఇచ్చారు. త్వరలోనే శివాన్నగుడెం రిజర్వాయర్ ను పూర్తి చేసి భూమిలోని ఫ్లోరైడ్ ను తరిమి కొడతాం అన్నారు. కృష్ణా జిల్లాలో వాట తేల్చని బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కేంద్రాన్ని డిమాండ్ చేస్తు, కృష్ణా జలాల్లో నీళ్ళ వాటా తేల్చాలన్నారు. కేంద్రం నిరుద్యోగులను మోసం చేస్తున్నది, లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగాలే అన్నారు. రక్షణ శాఖలో కూడా అగ్ని పత్ ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగాలు అంటున్నారు, ఉన్న ఉద్యోగాలు ఊడబీకుతున్నరు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేసే కార్యక్రమం కేంద్రం ముమ్మరం చేసిందన్నారు. బీజేపీ అధికారంలో నిరుద్యోగం పెరిగిపోతుంది. బీజేపీ వచ్చాక దేశంలో ఆకలి పెరిగింది. 107 స్థానంలో పేదరికం మనది. నేపాల్ పాకిస్థాన్ కంటే వెనకబడి పోయింది అన్నారు. ఇంత కంటే సిగ్గు చేటు ఏముంటుంది. గల్లిగల్లిలో తిరిగే బీజేపీ నేతలు కేంద్రాన్ని అడగాలి ఈ డబ్బుల గురుంచి. రైతు బంధు ప్రయోజనం అత్యధికంగా మునుగోడుకే ప్రయోజనం అన్నారు. ఒక వేళ బిజేపి గెలిస్తే... మన బావి కాడికి మీటర్లు వస్తాయి.. జాగ్రత్తగా ఉండాలి అని హరీష్ రావు సూచించారు.

**మర్రిగూడ రాజ్ పేట్ తండాలో మంత్రి హరీశ్ రావు**

మా తండాలు మాకు కావాలని కోరుకున్నారు మన గిరిజన సోదరులు.. గ్రామ పంచాయితీలు కావాలని కోరుకున్నారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు మాట తప్పారు. కేసీఆర్ తండాలను గ్రామా పంచాయితీలుగా చేయడం వల్ల మొత్తం 3146 మంది సర్పంచులు అయ్యారు. ఎమ్మెల్యేగా చేసిన రాజగోపాల్ రెడ్డి ఈ నాలుగేళ్ళలో ఒక్కసారి అయినా మీ గ్రామానికి వచ్చిండా,ఈ ఎన్నిక ఎవరికోసం ఎందుకోసం వచ్చింది ఎవరి స్వార్థం కోసం వచ్చిందన్నారు. మళ్ళీ రాజగోపాల్ రెడ్డి గెలిస్తే ఏం లాభం లేదు.. మళ్లీ టీఆర్ఎస్ ను తిట్టడం తప్ప ఇంకేమైనా చేస్తాడా? అన్నారు. మద్యంతో, డబ్బుతో గెలుస్తామంటున్న బీజేపీ నేతలను మర్రిగూడ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎంబీబీఎస్ లో గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ తెచ్చాం. 6615 ఎంబీబీఎస సీట్లలో 661 సీట్లు ఎస్టీలకు రిజర్వేషన్ ఇస్తున్నాం. ఇది టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి అన్నారు. విద్యలో, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్.. గిరిజనులకు మంచి అవకాశాలు కలుగుతాయి అన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే ఏడాదిలోపు ఇచ్చిన మాటలన్ని అమలు చేస్తాం, ఇచ్చిన మాట నెరవేర్చే బాధ్యత నాది అన్నారు. బీజేపీ గెలిస్తే 3000 పెన్షన్ ఇస్తారా? మోడీ సొంత రాష్ట్రం బీజేపీలో 700 పెన్షన్ ఇస్తున్నారు, బీజేపీ పాలిత రాష్ట్రమైన కర్ణాటకలో 600 పెన్షన్ ఇచ్చేవాళ్లు, తెలంగాణలో 3000 ఇస్తారంట ఎలా అని ప్రశ్నించారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజుల చేపిస్తా అన్నాడట.. రాజగోపాల్ రెడ్డి అసుంటోడు అని మండిపడ్డారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 3000 పెన్షన్ ఇచ్చి తెలంగాణకి వచ్చి ఈ మాటలు చెప్పండి. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 24 గంటలు కరెంట్ ఇచ్చింది. రూ.200 పెన్షన్ రూ.2000 అయింది. రైతుబంధు, రైతుభీమా, ఎవరు తెచ్చారు కేసీఆర్ కాదా? టీఆర్ఎస్ కాదా? అన్నారు. భూమికి బరువైన పంట పండుతోంది. తెలంగాణలో గింజ మిగలకుండా కొన్నాం అని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మీ, కేటీఆర్ కిట్ ఇవన్నీ మీ కండ్ల ముందే జరుగుతున్నా నిజాలు కావా? అన్నారు. 1000 ఇళ్లు ప్రభుత్వం ఇచ్చినా.. కాంట్రాక్టర్ అయిన రాజగోపాల్ రెడ్డి ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. కాంగ్రెస్ పార్టీ లేకుండానే పోయింది, బీజేపీ మందు సీసాలు, పైసలు ఇచ్చి ఓట్లు కొనాలని చూస్తున్నారు. కనపడని మనిషి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకంటారా? అభివృద్ధి చేసే టీఆర్ఎస్ ని గెలిపిస్తారా? అన్నారు. ఆగం కాకుండా మొదటి డబ్బా మీద 2 నంబర్ బటన్ కారు గుర్తు ప్రభాకర్ రెడ్డి ఫోటో మీద ఓటు వేసి దీవించండి, నా బాధ్యత తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని మంత్రి హరీష్ రావు అన్నారు.

# ఊపిరి ఉన్నంతకాలం టీఆర్ఎస్ ను వీడేది లేదు

-మొదటి పేజి తరువాయి

ఈ మధ్య కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పద్మారావు కలిసి ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాంతో, పద్మారావు బీజేపీలో చేరుతారన్న వార్తలు వచ్చాయి.
అయితే, తాను కిషన్ రెడ్డి తో భేటీ అయినట్లు చెప్పడం సరికాదని పద్మారావు చెప్పారు. బీజేపీలోకి వెళ్తున్నట్లు కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా బీజేపీ నాయకులు ఈ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ కాలం నుంచి జంట నగరాల్లో టీఆర్ఎస్ లో ఉన్న మొదటి వ్యక్తిని తానేనని పద్మారావు తెలిపారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య పార్టీ మారినంత మాత్రాన తాను కూడా పార్టీ మారుతున్నానని పుకార్లు సృష్టించడం సరికాదన్నారు. ఇన్నేళ్లు బూర నర్సయ్య కు ఆత్మగౌరవం గుర్తు రాలేదా? ఎంపీగా ఉన్నపుడు ఆత్మగౌరవం ఎటు పోయింది? అని ప్రశ్నించారు. ఉద్యమ కారులను అన్యాయం జరగలేదని, తాము ఎవరినీ మోసం చెయ్యలేదన్నారు. అలాంటివి నిరూపిస్తే పదవికి రాజీనామ చేస్తానని పద్మారావు సవాల్ విసిరారు. మంత్రి కేటీఆర్ తో కలిసి మునుగోడు ఎన్నికల విషయమై చర్చించానని చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. ప్రగతి భవన్ కు వెళ్లేందుకు తనకు ఎలాంటి అడ్డు లేదని, కేసీఆర్ తో ఎలాంటి విభేదాలు లేవు అని పద్మారావు స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు.

# టీఆర్ఎస్, బీజేపీలకు ఈసీ కొమ్ముకాస్తోంది

-మొదటి పేజి తరువాయి

తర్వాత టీఆర్ఎస్ ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ బ్యాలెట్ లో తప్పిదాలను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ అధికార పార్టీలకు కొమ్ముకాస్తోందన్నారు. పార్టీలపై ఈసీ వివక్ష మంచిది కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందన్నారు.

**ఈసీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తోంది**

బీజేపీ వందలాది వాహనాలతో మునుగోడులో ప్రచారం చేస్తుందని రేవంత్ అన్నారు. మంత్రులు ప్రభుత్వ వాహనాలను తెచ్చి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు తమపై భౌతిక దాడులు చేస్తున్నారని... కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేసినా.. ఇంత వరకు పోలీసులు ఏ ఒక్కరిపై కేసులు నమోదు చేయడం లేదన్నారు. వీటన్నిటిని ఎలక్షన్ కమిషన్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు అధికారులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతల వాహనాలనే రెగ్యులర్ గా తనిఖీలు చేస్తున్నారని అన్నారు.

**రఘునందన్..ఈటల సానుభూతితో గెలిచిన్రు..**

దుబ్బాక ఎన్నిక సమయంలో రఘునందన్ కు సానుభూతి వచ్చేలా దాడులు చేసి గెలిపించారని రేవంత్ ఆరోపించారు. అదే విధంగా హుజురాబాద్ లో ఈటలపై కూడా కేసులతో బెదిరించి ప్రజల్లో సానుభూతి తీసుకొచ్చి గెలిపించారన్నారు. ఈటల గెలిచిండు.. రఘునందన్ గెలిచిండు కానీ ఆ కేసులు ఎక్కడ పోయినవో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ డ్రామాలు పాము, ముంగీస ఆటలా ఉన్నాయన్నారు. తనకు తెలిసిన సమాచారం ప్రకారం మునుగోడులో సీఆర్పీఎఫ్ బలగాలు దిగబోతున్నాయన్నారు. అమిత్ షా రంగంలోకి దిగి.. టీఆర్ఎస్ పై ఒత్తిడి చేసేలా ప్లాన్ చేస్తున్నారన్నారు. దీంతో టీఆర్ఎస్, బీజేపీ మధ్యనే పోటీ ఉన్నట్లు చెప్పబోతున్నారన్నారు. పీకే డైరెక్షన్ మేరకే ఈ రెండు పార్టీలు ఇలా వ్యవహరిస్తున్నాయన్నారు. కేసీఆర్, మోడీ మధ్య రహస్య ఒప్పందం జరిగిందన్నారు. త్వరలో సీఎం కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపుతారని.. ఎన్నికల కమిషన్ ముందు ధర్నా చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. వెస్ట్ బెంగాల్ లో ఎలాంటి వాతావరణం కల్పించారో అలాంటి వాతావరణమే మునుగోడులో కల్పిస్తున్నారని అన్నారు. తన ప్రెస్ మీట్ నే ఎన్నికల సంఘం ఫిర్యాదుగా పరిశీలించాలన్నారు.

**పార్టీ అధినేతలైనా మా సవాల్ స్వీకరించాలి**

దీపావళి రోజున మద్యం, డబ్బు పంచకుండా ఎన్నికలకు పోదామని సవాల్ విసిరితే.. ఇప్పటివరకు ఒక్కరు కూడా ముందుకు రాలేదని రేవంత్ అన్నారు. అభ్యర్థులు రాకుంటే పార్టీ అధినేతలైనా తమ సవాల్ స్వీకరించాలన్నారు. బిడ్డలను మందుకు బానిసలను చేయొద్దని తల్లులు వేడుకుంటున్నారని..12 నుంచి 14 ఏళ్ల మధ్య పిల్లలను మత్తుకు బానిసలుగా చేస్తే..ఎన్నికల తర్వాత వాళ్ల పరిస్థితి ఏంటని రేవంత్ ప్రశ్నించారు.

# కేసీఆర్ తర్వాత కేటీఆరే సీఎం

-మొదటి పేజి తరువాయి

ఇప్పుడు మునుగోడులో ఇస్తోందన్నారు. తెలంగాణలో మత కల్లోలాలు రేపేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. మత ఘర్షణలతో ఓట్లు దండుకోవడం తప్ప బీజేపీకి ఏమీ చేతకాదన్నారు.బూర నర్సయ్య గౌడ్ బీజేపీకి వెళ్లడం ఆయన వ్యక్తిగతం అని మంత్రి చెప్పారు. మతం పేరుతో బీజేపీ విద్వేషాలు రెచ్చగొడుతోందని ఆరోపించారు. బీజేపీ డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసి మునుగోడులో గెలవాలని చూస్తోందని విమర్శించారు. మొన్న నియోజకవర్గంలో పెద్ద ఎత్తున డబ్బు పట్టుబడటమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇక, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణలో పోటీ చేస్తారన్న వార్తలపై శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా పోటీ చేయొచ్చని అన్నారు. గతంలో చిరంజీవి వచ్చారు..ఇప్పుడు పవన్ వస్తారేమో అని కామెంట్ చేశారు.

## 21న ఢిల్లీకి షర్మిల.. కాళేశ్వరంపై ఈడీకి ఫిర్యాదు !

-మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టును కట్టామని టీఆర్ఎస్ సర్కారు చెబుతున్నా.. దాంట్లో భారీ కుంభకోణం దాగి ఉంది" అని సీబీఐ డైరెక్టర్ సుబోధ్ కుమార్ జైస్వాల్ ను ఢిల్లీలో కలిసి కంప్లైంట్ ఇచ్చారు. తాను చేసిన ఫిర్యాదుకు సీబీఐ స్పందించిందని.. కాళేశ్వరం అవినీతిపై దర్యాప్తునకు ఇప్పటికే డీఐజీ ర్యాంకు అధికారిని నియమించిందని షర్మిల ఇటీవల మీడియాకు తెలిపారు.'కాళేశ్వరం ప్రాజెక్టు వరదపాలు కాగా.. లక్ష కోట్లు కేసీఆర్ పాలయ్యాయి' అని గతంలో పలుమార్లు ఆమె వ్యాఖ్యానించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 33వేల కోట్లతో రూపొందించారని.. కేసీఆర్ ఆ ప్రాజెక్టుకు తలకాయ, కాళ్లు తీసేశారని షర్మిల చాలాసార్లు కామెంట్స్ చేశారు. కాగా, షర్మిల నిర్వహిస్తున్న ప్రజాప్రస్థానం పాదయాత్ర ప్రస్తుతం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని ముగ్పల్ మండలంలో కొనసాగుతోంది.

## 26న కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఖర్గే

-మొదటి పేజి తరువాయి

ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని చెప్పారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఖర్గే మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్న పార్టీ నాయకులతో పాటు అధ్యక్ష స్థానానికి పోటీచేసిన శశిథరూర్ కు అభినందనలు తెలిపారు. తామంతా కలిసికట్టుగా నిరంకుశ కేంద్ర ప్రభుత్వంపై, ఫాసిస్టు శక్తులపై ఉమ్మడి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.
" రక్తం, చెమటతో కాంగ్రెస్ పార్టీని సోనియాగాంధీ దేశవ్యాప్తంగా బలోపేతం చేశారు. ఆమె అధ్యక్షురాలిగా ఉన్న హయాం మాకు స్ఫూర్తిదాయకం.రాహుల్ గాంధీతో కలిసి మేమంతా నడుస్తం. ఆయన నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రను విజయవంతం చేస్తం. పాదయాత్రలో ఉన్నప్పటికీ నాకు ఫోన్ చేసి రాహుల్ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ లో ప్రతి ఒక్కరు కార్యకర్తల్లా ముందుకు సాగాలి. కలిసికట్టుగా ఫాసిస్టు శక్తులపై పోరాడాలి" అని ఖర్గే పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఖర్గే ఈనెల 26న బాధ్యతలను స్వీకరిస్తారని కాంగ్రెస్ ఎంపీ రణ్ దీప్ సుర్జేవాలా ప్రకటించారు. ఆ రోజున ప్రెస్ మీట్ లో ఆయన మీడియాతో మాట్లాడుతారని వెల్లడించారు.

## టీఆర్ఎస్ పాలనలో ప్రజల బతుకులు ఏం మారలేదు

టీఆర్ఎస్ 8ఏళ్ల పాలనలో ప్రజల బతుకులు ఏమీ మారలేదని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎంపీ అర్వింద్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ కుటుంబం కాంట్రాక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం షాపులు పెట్టి ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్ లెక్క.. మిగితా నియోజకవర్గాలను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. అంగట్లో గొర్రెలను కొన్నట్టు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ కొన్నారని రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్?ను గద్దె దించాల్సిన సమయం వచ్చిందని.. ప్రజల కోసం పదవీ త్యాగం కాదు.. ప్రాణ త్యాగమైనా చేస్తానని అన్నారు. టీఆర్ఎస్ ప్రలోభాలకు ప్రజలు లొంగొద్దని.. టీఆర్ఎస్ డబ్బులు తీసుకుని బీజేపీకి ఓటేయాలన్నారు. తనను ఓడించడానికి కౌరవుల సేన వచ్చిందని.. ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

RNI-TELTEL/2017/72695

# ప్రగతి పనులపై కలెక్టర్ అనుదీప్ సమీక్షా సమావేశం






కొత్తగూడెం: బుధవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ఇంజనీరింగ్, కంపెనీ అధికారులతో డియంఎఫ్, ఎస్సిఏ, సిఎస్ఆర్, సిడిపి, సిబిఎఫ్ మరియు సిడబ్ల్యుఎఫ్ నిధులతో చేపట్టిన పనుల ప్రగతిపై కలెక్టర్ అనుదీప్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందచేయునపుడు ఇంజనీరింగ్ అధికారులకు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో చేపట్టిన పనులల్లో అందచేసిన అంచనాలకు మించి నిధులు అవసరమవుతున్నాయని, పిఆర్ డిఈ చెప్పిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ ఎస్టిమేషన్లు వేయడమంటే గాల్లో లెక్కలు వేయడం కాదు కదా, పబ్లిక్ మనీ అని, నీది నాదు కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంచనాలు ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు, అందకు కారణాలను తెలియచేస్తూ నివేదిక అందచేయాలని ఆదేశించారు. నవంబర్ నెలాఖరు వరకు భద్రాచలం నియోజకవర్గంలో 170 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించుటకు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇల్లందు బసిపో నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఈఈ, డిఈలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని చెప్పారు. నవంబర్ నెలాఖరు వరకు నిర్మాణ పనులు పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే తగు చర్యలు తీసుకుంటామని ఆర్టీసి ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. ఇల్లందు నియోజకవర్గంలో డియంఎఫ్టీ ద్వారా చేపట్టిన పనుల్లో జాప్యం జరుగుతున్నదని కోట్ల రూపాయలు మంజూరు చేస్తే పనులు ఎందుకు చేపించలేకపోతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేయాలని, వచ్చే నిధులు నిలిపివేతతో పాటు గతంలో ఖర్చు చేసిన నిధులను రికవరీ చేస్తామని చెప్పారు. నిర్మాణం పూర్తయిన గ్రామ పంచాయతీ భవనాలకు ప్రారంభోత్సవాలు చేపట్టాలని డిపిఓకు సూచించారు. నవంబర్ నెలాఖరు వరకు అన్ని గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. ఎస్ ఎ నిధులతో అన్ని నియోజకవర్గాలలో గ్రంధాలయాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని చెప్పారు. చర్ల మండలం, ఉంజుపల్లిలో నిర్మిస్తున్న చెక్ డ్యాం వల్ల ఎంతమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది, ఎంత ఆయకట్టు సాగులోనికి రానున్నదో సమగ్ర నివేదికలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనుల్లో 23 పనులు ప్రారంభం కావాల్సి ఉందని, తక్షణ ప్రారంభించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రారంభించడానికి అవకాశం లేకపోతే అట్టి పనులు రద్దు చేసి నూతన పనులు చేపట్టేందుకు ఆయ కంపెనీల ద్వారా ప్రతిపాదనలు ఇవ్వాలని చెప్పారు. ముర్రేడువాగు నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ తరచూ లై ఓల్టేజి వల్ల పోతున్నాయని, అందుకు కారణాలను పర్యవేక్షణ చేసి సమగ్ర నివేదికలు అందచేయాలని డిపిఓ, విద్యుత్, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనులు దక్కించుకుని సకాలంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లుకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని చెప్పారు. ఇల్లందు నియోజకవర్గంలో పనులు జాప్యంపై కాంట్రాక్టరును బ్లాక్ పెట్టేందుకు ప్రతిపాదనలు అందచేయాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు. పనుల్లో జాప్యం చేసే కాంట్రాక్టర్లును ఎందుకు సమర్ధించొద్దని, గతంలో నిర్వహించిన సమీక్షలో చెప్పినప్పటికీ పనుల్లో ప్రగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, మహిళా సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, డిఈఓ సోమశేఖరశర్మ, పిఆర్, పరిశ్రమల శాఖ జియం సీతారాం, మున్సిపల్ కమిషనర్లు, ర.భ, ఇరిగేషన్, గిరిజన, ఐడిసి ఇంజనీరింగ్ అధికారులు, కంపెనీల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్ మైదానంలో ఫుట్ బాల్ పోటీలు



మందమర్రి ఏరియా లోని సింగరేణి హైస్కూల్ మైదానంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 53వ డిపార్ట్మెంటల్ ఫుట్ బాల్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కేకే డిస్పెన్సర్ మందమర్రి డివైసిఎంఓ నాగేశ్వరరావు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు,అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగ క్రీడాకారులకు యాజమాన్యం మెరుగైన వసతులు కల్పిస్తుందని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో కంపెనీ లెవెల్ మరియు కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని బహుమతులు సాధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ మరియు బడికేల సంపత్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ, సిఎంఓఏఎల్ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్, స్పోర్ట్స్ హానరరి సెక్రటరీ సంఘమిత్ర, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చిన్నయ్య, జనరల్ క్యాప్టెన్ ఓం నారాయణ, గ్రౌండ్ ఇంచార్జ్ ఎన్.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.




గూడూరు మండలసీతానగరం గ్రామంలో కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో చుంచా.విజయ్ కూతురు చుంచా స్మైలి మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి యంగ్ ఇండియా సేవ సమితి అధ్వర్యంలో 50కేజీ లా బియ్యం అంద చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సభ్యులు వాసం సునీల్ సార్ ( టీచర్), భూక్యా మంగిలాల్, సెగ్నమ్ కృష్ణ ( సి అర్ పి ఎఫ్),సమ్మెట శ్రీనాథ్ గౌడ్, ధిగోజు శ్రీనివాస్ చారి, మైధం రాజు పటేల్, చుంచా వెంకటయ్య, చుంచా పాపయ్య, చుంచా.కిరణ్ కుమార్ తదిరులు పాల్గోన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్...

- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న కార్పొరేటర్.



మునుగొడులో సీపీఐ సీపీఎం పార్టీలు బలపరిచిన తెరాస అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని మునుగోడు మండలం వెల్మకన్నే,చల్మెడ ఎన్నికల ఇంచార్జ్ పరకాల ఎమ్మెల్యే చల్లా.ధర్మారెడ్డి,తో కలిసి ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి.మనీషా శివకుమార్,ఈ సందర్భంగా కార్పొరేటర్ , మాట్లాడుతూ ఈ ఎన్నిక రాజగోపాల్ రెడ్డి స్వార్థం కోసం వచ్చిందని,ప్రజలకు సేవ చేయమని మునుగోడు ప్రజలు ఆయనను గెలిపిస్తే తను మాత్రం డబ్బులే పరమావధిగా భావించి ప్రలోబాలగు లోంగి పార్టీ మారీ ఎన్నికలు తేవడం జరిగింది అని,అయినా మునుగోడు ప్రజల చిరకాల వాంఛ అయినా సురక్షిత మంచి నీటి ని అందిస్తున్న సీఎం కెసిఆర్ వెంటే ప్రజలు ఉన్నారన్నారు.బీజేపీ పాలిత ఏ రాష్ట్రం లో లేని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారు కనుకనే ప్రజలంతా సీఎం కెసిఆర్ తోనే ఉన్నారన్నారు.నవంబర్ 3 తేదీన జరిగే ఎన్నికలలో ప్రజలంతా పాల్గొనే మొదటి బాక్స్ లో రెండవ నంబర్ కారు గుర్తుకు ఓటేసి తెరాస అభ్యర్థి కుసుకుంట్ల.ప్రభాకర్ రెడ్డి ,ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య వెల్మకన్నే, చల్మెడ పరకాల నియోజకవర్గ తెరాస ఇంచార్జు మరియు తెరాస ముఖ్య నాయకులు కార్యకర్తలు సీపీఎం సీపీఐ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు..

## గౌరారంలో పోడు భూముల సర్వే నిర్వహణ

కామారెడ్డి జిల్లా పిట్లం మండల ంలోని గ్రామ పంచాయతీ పరిధిలో గల శివారు లోపోడు భూముల సర్వే గ్రామ సర్పంచ్ అనసూయ శంకర ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రతిభ మరియు వెంకట్ 36 ఎకరాల వరకు సర్వే నిర్వహించారు.అనంతరం కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు ఫారెస్ట్ కమిటీ వైస్ చైర్మన్ రేంజర్ల సాయిలు కే రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ నియమాల కు వ్యతిరేకంగా పోరాడదాం

## పాకాల కొత్తగూడలో జరుగు సదస్సును జయప్రదం చేయండి

### అఖిల భారత రైతు కూలీ సంఘం పిలుపు





మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న అటవీ సంరక్షణపేరుతో 2022 నియమాలు పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమైన వి దేశంలో నలభై కోట్ల మంది ఆదివాసీలు ఆదివాసేతరపేద ప్రజలు తమ హక్కులను భూములను కోల్పోతారు 2022నూతన చట్టం ద్వారా ఆదివాసీల హక్కులు కోల్పోయి వారి జీవితాలను విధ్వంసానికి గురి చేసి అడవినీ.అటవీ సంపదను .వారి సాంప్రదాయాలనుచిన్నా భిన్నం చేస్తూ. చట్టబద్ధ హక్కులను. భూములను కోల్పోయినిర్వాసితులుగా మిగిలిపోతారని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరివెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శితోకల వెంకన్న అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన చట్టం ద్వారా పీసా.వన్ ఆఫ్ సెవెంటీ.2006అటవీ హక్కుల చట్టాలు నిర్వీర్యమైపోతాయనిఅన్నారు .2022అటవీసంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ 29-10-022 కొత్తగూడలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ బయ్యారం మండలంలోని బాలాజీపేట .కారుకొండ కొత్తగూడెం. కోయగూడెం. వెంకటాపురం. కొత్త గుంపు మిర్యాలపెంట. అల్లిగూడెం తదితర గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ పూనమ్ భిక్షం అన్న రామచంద్రుల మురళి .ఎర్ర మల్ల వెంకన్న .పొడుగు వెంకన్న .బానోతు హెూలీ. పరిష్కా వెంకన్న. పడిగే భద్రయ్య ఆకుల సుధాకర్. పొడుగు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు .

## వరద బాధితులకు సర్వే నెం 10 ప్రభుత్వ భూమిలోలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలి




- న్యూడెమోక్రసీ భారీ ప్రదర్శనలి
- 5 గంటలపాటు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

సర్వేనెంబర్ 10 లో 6600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, ప్రభుత్వ అధికారులు తక్షణమే ఆ భూమిలో గోదావరి వరద ముంపు బాధితులకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ బూర్గంపాడులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ప్రదర్శన, తాహాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించి 4 గంటలు ధర్నా నిర్వహించటం జరిగింది. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోర రవి మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 10 లో ఉన్న ప్రభుత్వ భూమిని 6600 ఎకరాలు ఫారెస్ట్ లో కలుపుకున్నారని, వరద ముంపు బాధితులు ఇక ఎంత మాత్రం ఆ కాలనీలలో నివసించలేక శాశ్వత పరిష్కారం కోసం గత రెండు నెలలకు పైగా అధికారులకు వినతి పత్రాలు ఇస్తూ, ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ, కనీసం భూసేకరణ ప్రయత్నాలు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ భూములు సర్వే నిర్వహించి, వరద బాధితులకు స్థలాలు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, లేనియెడల ఫారెస్ట్ లో కలిపిన ప్రభుత్వ భూముల్లో ప్రజలే నివాసాలు ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కుంజ కృష్ణ, జక్కుల రాంబాబు , వైయస్ రెడ్డి, వీరమల్ల ఉమ, సత్యనారాయణ, బట్టు రవి, ఆర్ లక్ష్మి , అనంతలక్ష్మి, ముంతాజ్, మీనాక్షి , అలివేలు, చిన్నమ్మాయి, పాషా , రఫీ , మనోజ్, నరేష్ , దుర్గారావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పరిష్కారానికి కృషి

### - ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్



బుధవారం రోజున గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అఖిలాండేశ్వరి కాలనీలో డ్రైనేజీ మురుగు నీరు పొంగి ఇండ్లలోకి వస్తుండడంతో కాలనీవాసులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని డ్రైనేజీ సమస్య పరిష్కారానికై సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. స్పందించిన అధికారులు తమ సిబ్బందిని కాలనీకి పంపించారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో అఖిలాండేశ్వరి కాలనీ అధ్యక్షులు ఎన్. నాగేశ్వరరావు,జాయింట్ సెక్రటరీ శారద,సెక్రటరీ రాజు,పాండురంగ విఠల్,అశోక్ కుమార్, విజయసాయి,రమేష్, శంకర్,అజయ్,వాటర్ వర్క్స్ సిబ్బంది,కాలనీ వాసులు తదితరులున్నారు.

## మాలోత్ సునీల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన నెహ్రూ నాయక్



కురవి మండలం లింగ్య తండా (బి ) గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాలోత్ సునీల్, కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గం టిపిసిసి కమిటీ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, బుధవారం కురవి మండల ముఖ్య నాయకులు,మాలోత్ సునీల్,చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ఓదార్చి ఆర్థిక సహాయం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలోత్ సునీల్ మరణం ఎంతో తీరని లోటని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని,నియేజకవర్గంలో ప్రతి కాంగ్రెస్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డీవై గిరి,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు మాలోత్ హరిలాల్ మండల నాయకులు శ్యామల శ్రీనివాస్ ఎడ్ల వెంకన్నా,లింగ్యా నాయక్ ,జవహాలాల్,మాజి ఎంపిటీసీ లింగ్యా లక్ష్మాణ్,స్వామి,రాజారాం,చందర్,బాను యువకులు, అనిల్,మెహన్ వీరన్న, బాను, తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు ప్రచారానికి బయలుదేరిన బిజెపి మండల ముఖ్య నాయకులు

- టేకులపల్లి మండల బిజెపి అధ్యక్షుడు ధరావత్ బాలాజీ నాయక ఆధ్వర్యంలో బయలుదేరారు.



తెలంగాణ రాష్ట్రంలో రాజగోపాల్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి మరియు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపి తరపున పోటీ చేస్తున్న సందర్భంగా ఉప ఎన్నిక అనివార్యంగా జరుగుతున్నది కావున టేకులపల్లి బిజెపి మండల నాయకులు మునుగోడు ప్రచారానికి బయలుదేరారు బయల్దేరిన నాయకులను ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హథిరాం నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షులు బాలాజీ నాయక్ మరియు మరియు పినపాక నాయకులు వెంకటేశ్వర్లు మరియు ఇతర నాయకులు రాజగోపాల్ రెడ్డి గారికి గెలుపు పై ప్రచారానికి బయలుదేరారు

## Jnnurm కాలనీ నిర్వాసితులకు అండగా సురక్ష సేవా సంఘం



అబ్దుల్లపూర్ మెట్టు మండలం లోని జన్నూర్మ్ కాలనీ లో కొంతమంది నిర్వాసితులు గత 10 సంవత్సరాలుగా వారికి కేటాయించబడిన ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తూ ఉన్నారు. వీరంతా న్యాయ బద్దంగా జన్నూర్మ్ పథకం లో 30000 రూపాయలు చెల్లించి రసీదు పొంది వారికి కేటాయించబడ్డ ఇళ్లలోనే ఉంటున్నారు... అయితేఇటీవల కాలంలో అధికారుల నుండి మీ ఇండ్లు రద్దు పర్చబడ్డాయి. మీ ఇండ్ల ను వేరొకరికి కేటాయింప బడ్డాయి అని ఆదేశాలు వచ్చాయి. దీనితో లబోదిబోమన్న నిర్వాసితులు సురక్ష సేవా సంఘాన్ని ఆశ్రయించారు.! ఈరోజు బాధితులతో...! రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని డిఆర్ఓ హరిప్రియ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీశంకర్ యాదవ్ ,సురక్ష సభ్యులు ఇస్మాయిల్, ఖయ్యుమ్,ఇంకా జన్నూర్మ్ కాలనీ భాదితులు పాల్గొనడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ పరీక్షలు



మండలపరిధిలోని నూతనకల్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత డయాబెటిస్ (షుగర్)నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు,ఈకార్యక్రమంలో 55 మందికి పరీక్షలు చేశారు,వీరిలో ముగ్గురు కి షుగర్ ఉన్నట్టు నిర్ధారణ అయింది,ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుల రాజశేఖర్ రెడ్డి,డిసి లు మిట్టపల్లి నరసింహారావు,పులబాల వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం ఏ శిరీష,లయన్స్ క్లబ్ సభ్యులు గూడూరు సతీష్ రెడ్డి,చిట్టా నాగేశ్వరరావు,చిత్తలూరి నరసింహారావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మనోజ్

నియోజకవర్గం ఉప ఎన్నికల లో భాగంగా 8వార్డులో పశ్చిమ ఏమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశానుసారం టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కంజర్ల మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించరు, అందులో భాగంగా రైతు బందు, ఆసరా పెన్షన్ పొందుతున్న ప్రతి ఒక్క లబ్దిదారుల ఇంటింటికి మరియు పంట పొలాల వద్దకు వెళ్ళి కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలని, పెన్షన్ అందిస్తున్న కేసీఆర్ బలబలపర్చిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి మునుగోడు గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెరాస పార్టీ నాయకులు భీమనపెల్లి శివ, పులకరం వెంకన్న,లు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన ఖమ్మం మున్నూరు కాపు నాయకులు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్నూరు కాపు నాయకులు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేత



మునుగోడు నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్నూరు కాపు నాయకులు టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ, INTUC సెంట్రల్ కమిటీ నంబర్ కొత్త సీతారాములు ఖమ్మం జిల్లా మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇల్లందు లక్కినేని సురేందర్ రావు,కృష్ణ ప్రసాద్ ఎన్కుర్,పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మనోహర్ నాయుడు సత్తుపల్లి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్దీ కిషోర్ పాల్వంచ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సపటం నర్సింహారావు ఖమ్మం జిల్లా,పాల్వంచ బీసీ సెల్ పట్టణ నాయకులు లోగాని మురళి,పాల్వంచ కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు ముత్తినేని సత్యనారాయణ ముదిగొండ,కె,రాకేష్,శిరంశెట్టి వేణు,సత్యల వెంకటేశ్వరావు,గంగిశెట్టి శ్రీనివాసరావు,తోట రాజేష్,తదితరులు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యలు కోసం విన్నవించి వినతిపత్రాన్ని అందజేశారు. ఉమ్మడి జిల్లాలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని,మొన్న జరిగిన పీసీసీ సభ్యుల ఎంపికలో మున్నూరుకాపులకు అన్యాయం జరిగిందని,భవిష్యత్ లో మున్నూరుకాపులకు నామినేటెడ్ పదవులతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి మూడు జనరల్ సీట్లలో ఒక జనరల్ సిట్ మున్నూరుకాపులకు కేటాయిన్చాలని. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇరవై మూడు శాతం నుండి ఇరవై అయిదు శాతం జనాభా ఉన్నటువంటి కాపు సామాజికవర్గానికి బీసీ మున్నూరుకాపులు ఉన్నావారికి తగు ప్రాధాన్యత ఇవ్వాలని పీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి కి విన్నవించి వినతిపత్రాన్ని అందజేశారు. అదే విధంగా ఉమ్మడి జిల్లా నుండి మున్నూరుకాపు సామాజికవర్గం వారు మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పాల్వాయి స్రవంతీ గెలుపుకు ఇంటిటింటి ప్రచారం నిర్వహిస్తామని నాయకులు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి తెలిపారు.

# సంతలో సరుకుగా విద్యా వ్యవస్థ విధానం




- వ్యతిరేక విద్యా విధానాలను ప్రతిఘటిద్దాం.
- పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడుకుందాం.
- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో న్యాయ విద్య కొరకు పోరాటాలు.

ఇల్లందు: భద్రాద్రి జిల్లాలోని ఇల్లందు మండల ముకుందాపురం గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో (పి డి ఎస్ యు) జిల్లా అధ్యక్షుడైన సాంబ, మండల నాయకులు ఉషా ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుముడిగా దాడి చేస్తున్నాయని సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని అలాగే ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు గారుస్తున్నారని దీని కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని అలాగే కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మనసిక వత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయని తెలియజేస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రభుత్వానికి ( పిడి ఎస్ యు) సంఘం తరపున ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన ప్రభుత్వం స్పందించకపోవడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను వత్తాసు పలుకుతూ న్యాయమైన విద్యా వ్యవస్థను బ్రస్టు పరిచే విధంగా అమలు చేస్తున్నాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో విద్యారంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి గణేష్ నాయకులు పార్దు, కిరణ్, ప్రభకర్, సింధు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటాం మంత్రి సత్యవతి రాథోడ్



మహబూబాబాద్ జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం కారణంగా పిడుగులు పడి ముగ్గరి మృతి చెందిన ఘటన పై రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, కి ఫోన్ చేసి మాట్లాడిన మంత్రి సత్యవతి రాథోడ్, మృతులు, కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బయ్యారం పెద్ద చెరువు కట్టపై కోట గడ్డ గ్రామానికి చెందిన పశువుల కాపరి మెస్సు కిరణ్ (24),కురవి మండలం మొగిలి చర్ల శివారు జగ్యాతండాకు చెందిన బూక్యహుస్సేన్(45), గూడూరు మండలం లక్ష్మీ పురంకు చెందిన తేజావత్ మల్సూర్ (55)లు పిడుగు పాటుకు గురై
మృతి చెందారు. ఒకే రోజు ఒకే సమయంలో జిల్లాలో ముగ్గురు మృతి చెందాటం బాధాకరం అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు

## దళితుల అభివృదే టీఆరెస్ పార్టి దెయ్యం



మాన్సూరాబాద్ డివిజన్, వనస్థలిపురం పరిధిలోని నివాసం ఉండే సారిక, కళాధర్ కి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం విషయం తెలుసుకొని దళితబంధు పథకం క్రింద దరఖాస్తు చేసుకున్నారు. దానిలో భాగంగా మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలో వీకర్ సెక్షన్ నందు ఉండే సారిక బట్టల షాప్ దళితబంధు పథకం మంజూరు కావడం జరిగింది.అలాగే వనస్థలిపురం నందు ఉండే కళాధర్ కి టెంట్ హౌస్ మంజూరు కావడం జరిగింది.దానిలో భాగంగాఈ రోజు మూసీ రివర్ ఫ్ర%శీ%ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దళిత బంధు షాప్ లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాన్సూరబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల. విఠల్ రెడ్డి, డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,వనస్థలిపురం డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి సీనియర్ నాయకులు టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, ఆనంద్ రాజ్,రాంకోటి, సంజయ్,మధు గౌడ్,అశోక్ యాదవ్, గడాల రాజు, యాదగిరి నేత,ఆనంద్ యాదవ్, కె.కె.ఏల్.గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లారీ యజమానుల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..

తెలంగాణ లారీ యజమానుల ఆధ్వర్యంలో ఆటోనగర్ అడ్డా దగ్గర తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా రెడ్డి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బి. నందా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రవాణా రంగం యొక్క సమస్యలను పరిష్కరించిన సందర్భంగా యజమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రీన్ టాక్స్ విషయంలో సంవత్సరానికి తిరోగమన పద్ధతిలో కొంత మొత్తం తగ్గించడానికి ప్రభుత్వం ఒప్పుకున్నదని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన టిఆర్ఎస్ పార్టీకి మునుగోడు ఉప ఎన్నికలలో లారీ సంఘాలు, యజమానులు, డ్రైవర్లు, లేబర్లు, స్వచ్ఛందంగా పనిచేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ లారీ యజమానుల సమస్యలను పరిష్కరించినందుకు అక్టోబర్ 22వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు బిఎంఆర్ సర్తా కన్వెన్షన్ సెంటర్లో పార్టీలకతీతంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఇందులో ముఖ్యఅతిథిగా తెలంగాణ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, తెలంగాణ ఎక్సైజ్ శాఖ%ు% లారీ యజమానుల సంఘం గౌరవ అధ్యక్షుడు వి శ్రీనివాస్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.రామ్ రెడ్డి, కేసారం బాల్ రెడ్డి, జగదీష్ యాదవ్, ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం జనరల్ సెక్రెటరీ కొండే శ్రీశైలం, అంజయ్య గౌడ్, ఆకుల శ్రీనివాస్, లాగోని శ్రీనివాస్, పట్నం వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి ,జంగారెడ్డి, అల్వాల్ రెడ్డి, జగదీష్ యాదవ్, బిఎంఎల్ఎస్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com